

భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 33.0
కనిష్ఠం : 19.0

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6:21 (గురు)
సహరి : 4:47 (శుక్ర)

ఓటర్ల చేతిలో పాశుపతాస్త్రం

సీ విజిల్



సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అక్రమాలు జరగకుండా సాఫీగా నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల సంఘం పటిష్ట చర్యలు చేపట్టింది. అక్రమాలకు అడ్డుకట్ట వేసే అన్ని రకాల వనరులను ఉపయోగిస్తోంది. అందులో భాగంగానే తీసుకొచ్చిన 'సీ విజిల్' యాప్. ఎన్నికలలో నిబంధనలు ఉల్లంఘించిన నాయకుల పని పట్టేందుకు సామాన్య ప్రజలు దీనిని పాశుపతాస్త్రంగా ఉపయోగించుకోవచ్చు.

- ఎన్నికల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈసీ ప్రయోగం
- ఆడియో, వీడియో, ఫొటోల ద్వారా ఫిర్యాదు చేసే వెసులుబాటు
- ఫిర్యాదు చేసిన ఐదు నిమిషాల్లోనే స్పందన.. వంద నిమిషాల్లో చర్యలు



భీమవరం టౌన్, మార్చి 20 : రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దిశ, నిర్దేశం చేసే సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్) అమలులోకి వచ్చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా మారాయి. అక్రమాలకు, నిబంధనల ఉల్లఘనలకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎలాగైనా గెలవాలని దురుద్దేశంతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని రెచ్చిపోయే అవకాశాలు లేకపోలేదు. ఎన్నికల నిబంధనలను సైతం తుంగలో తొక్కేవాళ్ళు లేకపోలేదు. ఏ రాష్ట్రంలో లేని విధంగా వలంటీర్ల వ్యవస్థ అధికార పార్టీ కన్ను సన్నల్లో పని చేసేందుకు సిద్ధమవుతోంది. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసింది. సీ విజిల్ యాప్ ద్వారా ఈ అవకాశం కల్పించింది. నిబంధనలు ఉల్లంఘించే వారిపై దీని ద్వారా చర్యలు తీసుకోనుంది.

సీ విజిల్ అంటే ఏమిటి ?

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుంచి ఈ సీ విజిల్ యాప్ అందుబాటులోకి వచ్చింది. వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు సైతం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వాటిని సాక్ష్యాలతో సహా ఇందులో పొందుపరచవచ్చు. ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డు చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి.



ఐదు నిమిషాల్లోనే రంగంలోకి

ఫిర్యాదు చేసిన ఐదు నిమిషాల్లో ఎన్నికల అధికారులు రంగంలోకి దిగుతారు. వారు 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేసుకుంటారు. విచారించి 30 నిమిషాల్లో వివరాలు సేకరిస్తారు. అనంతరం ఎన్నికల అధికారికి నివేదిస్తారు. ఆయన దానిపై 50 నిమిషాల్లో చర్యలు తీసుకుంటారు. ఇలా 100 నిమిషాల్లో సీ విజిల్ యాప్‌లో చేసిన ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారు. మీరు చేసిన ఫిర్యాదు స్టేటస్ కూడా తెలుసుకునే వెసులుబాటు ఉంది. దీన్ని ప్రజలు ఎవరైనా వినియోగించుకోవచ్చు. పార్టీలకు అతీతంగా ఎవరు అవినీతికి పాల్పడినా ఫిర్యాదు చేయవచ్చు.

రిజిస్ట్రేషన్ చేసుకోవడమెలా?

- ముందుగా సెల్‌ఫోన్‌లోని గూగుల్ ప్లే స్టోర్‌లో కేంద్ర ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- సెల్‌ఫోన్ నంబరు ద్వారా దానిలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఓటీపీ వస్తుంది. దీనిని ఎంటర్ చేసుకుంటే సీ విజిల్ యాప్ సిద్ధమైనట్లే.



ఎలాంటి ఫిర్యాదులు చేయాలి ?

- ఎన్నికల ప్రవర్తన నియమావళికి భిన్నంగా ఉన్న దేనిపైన అయినా ఫిర్యాదు చేయవచ్చు.
- డబ్బు పంపకాలు, ఉచితాలు, బహుమతుల అందజేత, రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం, మద్యం, మత్తు పదార్థాల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేయడం, ఎన్నికల రోజు ఓటర్లను వాహనాలలో తరలించడం, ఇలాంటి ఉల్లంఘనలను ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రికార్డు చేసి అప్‌లోడ్ చేయాలి.
- ఎక్కడైనా ఎన్నికల ఉల్లంఘనలు కనిపిస్తే ఎవరైనా సీ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.




ఈ రోజే యాప్ డౌన్‌లోడ్ చేసుకుని.. ఎక్కడైనా ఎన్నికల ఉల్లంఘన కనిపిస్తే ఫిర్యాదు చేయండి. అక్రమాలకు అడ్డు కట్ట వేయండి. మీ పిల్లలు, రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం.. మీ వంతు బాధ్యతను నిర్వర్తించండి. ఫిర్యాదులపై వంద నిమిషాలలో పరిష్కారానికి చర్యలు చేపడతాం. ఓటర్లు ఈ సీ విజిల్ యాప్‌పై అవగాహన పెంచుకోవాలి. ఎన్నికల్లో అక్రమాలపై ఈ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే చర్యలు తీసుకుంటాం.

- కలెక్టర్ సుమిత్‌కుమార్



అడ్డుకట్ట వేసేందుకే 'సీ విజిల్'

తాయిలాలు పంచి అక్రమాలకు పాల్పడి అధికార పీఠం ఎక్కాలనుకునే అరాచక రాజకీయ పార్టీలకు ఈ యాప్ ద్వారా చరమగీతం పాడవచ్చు. బాధ్యత గల పౌరుడిగా యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఎక్కడైనా ఎన్నికల ఉల్లంఘన కనిపిస్తే ఫిర్యాదు చేయాలి. అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు, రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగేందుకు పౌరుడిగా మనవంతు బాధ్యతను నిర్వర్తించేందుకు ఈ యాప్ దోహదం చేస్తుంది.



ఎలా ఫిర్యాదు చేయాలి..



- యాప్ తెరవగానే స్క్రీన్‌పై ఫొటో, వీడియో, ఆడియో అనే మూడు ఆప్షన్లు ఉంటాయి.
- ఫొటో ద్వారా ఫిర్యాదు చేయాలనుకుంటే ఫొటో ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి.
- మీ లోకేషన్ నమోదవుతుంది. ఉల్లంఘనకు సంబంధించిన ఫొటోను అప్‌లోడ్ చేయాలి.
- ఏ రాష్ట్రం, ఏ నియోజకవర్గం, తదితర వివరాలను నమోదు చేయాలి.
- సదరు ఉల్లంఘనను క్లుప్తంగా వివరించాలి. ఎన్నికల సంఘానికి చేరుతుంది.
- యాప్‌లో వివరాలు పొందుపరచగానే జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత విషయంపై విచారణ జరుపుతారు.
- సీ-విజిల్ యాప్‌లో చేసిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటారు.
- ఇక్కడ ఫిర్యాదు స్టేటస్ కూడా తెలుసుకునే వెసులుబాటు ఉంది.

ఫిర్యాదులపై చర్యలు : జేసీ



ఉండి, మార్చి 20 : సీ-విజల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఎప్పటికపుడు పరిష్కరించేలా చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు జేసీ, ఉండి రిటర్నింగ్ అధికారి సీవీ ప్రవీణ్ ఆదిత్య అన్నారు. బుధవారం ఉండి ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై సీ-విజిల్ యాప్ ద్వారా స్వీకరిస్తున్నాం. కలెక్టరేట్ కంట్రోల్ రూంలో సిబ్బందిని 24 గంటలూ అందుబాటులో ఉంచాం. జిల్లాస్థాయిలో స్టాటిక్ సర్వేలైన్స్ టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, వీడియో నిఘా బృందాలు, వీడియో వీక్షణ బృందాలు ఏర్పాటు చేశాం. ఫిర్యాదులపై 1950 నెంబరుకు కాల్ చేయవచ్చు. ఎన్నికల విధులకు వలంటీర్లు సహకరిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామ'న్నారు.

పది పరీక్ష ప్రశాంతం

భీమవరం రూరల్, మార్చి 20 : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లాలోని 127 పరీక్ష కేంద్రాలలో పరీక్షకు 21,238 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉంది. 20,573 మంది హాజరవగా 665 మంది గైర్హాజరయ్యారు. ఎస్ఎస్‌సి (ఏపీఓఎస్ఎస్) పబ్లిక్ పరీక్షకు 628 మంది విద్యార్థులకు గాను 558 మంది విద్యార్థులు ఆంగ్ల పరీక్షకు హాజరయ్యారు. ఇంటర్మీడియట్ (ఏపీఓఎస్ఎస్) పబ్లిక్ పరీక్ష సంబంధించి ఆంగ్ల పరీక్షకు 1303 మంది విద్యార్థులకు గాను 1202 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఈవో వెంకటరమణ తెలిపారు. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ జరగలేదని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 50, డీఈవో ఎనిమిది కేంద్రాలు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఆరు కేంద్రాల్లో తనిఖీ చేశారు.



భీమవరం, ఉండి సెక్టార్ ఆఫీసర్లు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భీమవరం, ఉండి నియోజకవర్గాల్లోని పోలింగ్ బూత్‌ల వారీగా సెక్టార్ అధికారులు వీరే..

ఉండి సెక్టార్ అధికారులు

అధికారి పేరు.. హోదా	ఫోన్ నెంబరు	పోలింగ్ స్టేషన్ల నెంబర్లు
1 ఎన్.పార్వతి (ఆకివీడు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ)	98660 82012	- 1,2,3,4,22,23,24,31,32,81,82,83,30
2 జేఎన్ భూషణం (ఆకివీడు ఏపీఎం ఐకేపీ)	9959 44224	- 7,144,145,146,147 ,148,149,84,27,28,29,26.25
3 ఏ.రవీంద్ర (ఆకివీడు ఎంఈవో)	95151 59401	- 116,117,154,155,156,85,86,87,129,130,127,128,132,134
4 డీవీ రమణమ్మ(ఆకివీడు ఇంజనీరింగ్ ఆఫీసర్)	98481 66086	- 131,133,121,122,123,124,125,126,118,119,120
5 ఎంఆర్వీ ప్రియాంక (ఆకివీడు ఎంఏవో)	91105 32647	- 139,140,141,142,143,135,136,137,138
6 కె.వివేక్ (ఆకివీడు ఎఫ్‌డీవో)	79897 37260	- 150,151,152,153,200,201,202,203,204,205,206,207,208
7 డి.రామకృష్ణంరాజు (ఉండి హౌసింగ్ ఏఈ)	70939 30653	- 159,160,161,219,220,221,222,189
8 పి.రమేష్‌బాబు(కాళ్ల పీఆర్ ఏఈ)	90002 74374	- 165,166,162,163,164,184,185,186,183,181,182
9 ఎం.ఇందిరా ప్రియదర్శిని(కాళ్ళ ఎఫ్‌డీవో)	77022 82700	- 188,187,225,226,223,224,228,229,230,238,233,195,227
10 కె.శ్రీహరిబాబు (కాళ్ళ ఆర్‌అండ్‌బీ జేఈ)	94408 18718	- 190,191,192,193,194,158,157,213,215,214,216,217,218
11 పీఎస్ఆర్ ఆంజనేయరాజు (కాళ్ళ హౌసింగ్ ఏఈ)	70939 30654	- 196,197,198,199,209,210,211,212,231,232,235,234,236,237
12 బి.వినాయకుడు (ఉండి ఎంఈవో-2)	91823 38857	- 5,6,7,8,9,16,10,11,14,15,12,13
13 పి.శివరామరాజు(ఉండి హౌసింగ్ డీఈఈ)	70939 30601	- 33,34,19,21,20,17,18
14 బి.సంధ్య (ఉండి వ్యవసాయశాఖ ఏవో)	83310 56718	- 66,35,36,63,64,61,65,62
15 జి.శేషవేణి (ఉండి ఐకేపీ ఏపీఎం)	99594 42246	- 70,67,69,71,72,73,76,74,75.77,78
16 బి.శ్రీనివాసరావు (ఉండి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ)	94946 95608	- 68,92,93,94,113,114
17 కేవీ సుబ్బారావు (ఆకివీడు ఈవోపీఆర్డీ)	99484 49940	- 115,89,90,91,88,80,79
18 వి.నారాయణరావు, (పాలకోడేరు ఏవో)	96766 86469	- 58,59,60,95,37,38,40,39
19 టీవీఎస్ నాగరాజు (పాలకోడేరు ఎంఈవో)	89852 21175,	- 49,48,45,46,47,50,44, 42,43,41
20 వి.విజయ్‌కుమార్‌రాజు(పాలకోడేరు పీఆర్ ఏఈ)	98668 25252	- 51,56,53,57, 55 ,52,54,97,98,99,100,96,101
21 బి.నరశింహరావు, ఏఈ హౌసింగ్, పాలకోడేరు,	70939 30655	- 109,111,110,112,104,105,106,107,108,179,180,102,103
22 వి.వి.శ్రీనివాసరాజు(పాలకోడేరు ఏవో)	90320 34115	- 169,170,167,168,175,176,173,174,178,177,171,172

భీమవరం సెక్టార్ అధికారులు

1 కేవీ వెంకటేశ్వరరావు(బీసీ వెల్ఫేర్ ఆఫీసర్)	94916 76391	- 1,2,3,4,5,6,7,8,9,10,11,12,13,14,15
2 ఎంఎన్ శ్రీమన్నారాయణ(వీరవాసరం ఎంఈవో-2)	70139 08085	- 16,17,18,19,25,26,27,28,29
3 బీవీవీ అప్పారావు (వీరవాసరం ఏవో)	94418 33341	- 30,31,32,33,34,35,36,
4 బెన్నీబాబు(వ్యవసాయ శాఖ ఏవో)	83310 56724	- 37,175,176,177,178,179, 180,181,182,183,184,185,186,187
5 ఎస్ఆర్వీ మూర్తి (వీరవాసరం హౌసింగ్ ఏఈ)	99487 12444	- 188,189,190,191,192,225,226,227,228,229
6 పి.లావణ్య (భీమవరం ఎంపీడీవో)	84639 54159,	- 20,21,22,23,24,49,50,51,52,53
7 కె.సురేంద్ర (భీమవరం పబ్లిక్ హెల్త్ ఏఈ)	94947 78626	- 38,39,40,41,42,43,44,45,46,48,70,71
8 ఎస్‌కే రహీమ్ (భీమవరం డిప్యూటీ ఈఈ)	98499 08139	- 56,57,58,59,60,61,63,64,65,66,67,68,69,108
9 వై.శ్రీనివాస్ (భీమవరం డిప్యూటీ ఈఈ)	98499 07156	- 72,74,75,76,77,78,79,101,122,123,124,125,126,127
10 ఎస్.జయప్రకాష్, (భీమవరం ఏఈ డ్రైనేజీ)	98664 17447	- 121,128,129,130,131,132,133,134,135,136, 92,80,138,140,137
11 ఎన్.శ్రీనివాసరావు (భీమవరం రూరల్ ఎంఈవో1)	89192 66241	- 81,82,83,84,85,86,87,88,90,95
12 వి.వెంకటేశ్వరరావు (భీమవరం రూరల్ ఎంఈవో2)	94419 64339,	- 91,93,94,73,110,119,120,97,98,100
13 ఎన్.శ్రీనివాస్(భీమవరం ఏవో)	99493 94900	- 89,102,103,104,105,106,107,109,111,112,96,99,143
14 ఎం.కనకారావు (ఆర్‌డబ్ల్యూస్ ఏఈ భీమవరం)	99893 13252	- 113,114,115,116,117,118,47,139,141,142,144,62
15 ఆర్‌వీఆర్ పవన్ (ఆర్‌డబ్ల్యూస్ ఏఈఈ)	93900 25692	- 147,148,149,150,151,152,153,154,155,156,157,158
16 పీవీ రామరాజు (ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఈఈ)	94408 18303	- 159,160,161,162,163,164,165
17 పి.రామదాసు, (కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్)	99632 37600	- 166,167,168,199,200,201,202, 203,204,205,220,221,222,223,234
18 జి.సత్యనారాయణ (కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్)	99493 89188	- 169,170,171,172,173
19 జి.శ్రీనివాసరావు (ఎఫ్‌డీవో వీరవాసరం)	93463 29971	- 193,194,195,196,197,198,230,231,232,233,235
20 సీహెచ్ శ్రీనివాస్ (వ్యవసాయ శాఖ ఏడీ)	83310 56651	- 54,55,206,207,208,209,210
21. బీహెచ్ రవిప్రసాదరాజు (ఇరిగేషన్ ఏఈ)	98497 74433	- 211,212,213,214,215,216,217,218,219,224

ఎన్నికల కోడ్‌పై ఇంకా నిర్లక్ష్యమేనా ? - 7వ పేజీలో

వివక్ష చూపారో..



వేటు తప్పదు : ఉద్యోగులపై నిరంతర నిఘా

- అధికార పార్టీకి అనుకూలంగా పలువురు
- వారిపై ఫిర్యాదు చేస్తున్న ప్రతిపక్షాలు
- ఎన్నికల సంఘం సీరియస్
- భీమవరంలో బరితెగిస్తున్న వలంటీర్లు

తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఓ పోలీస్ అధికారి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ టీడీపీ నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం ఫ్లెక్సీల తొలగింపులో అలసత్వం వహించారంటూ ఆచంటలో ఐదుగురు కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీచేశారు. ఉండి మండలం ఉణుదుర్రులో తొమ్మిది మంది వలంటీర్లు, మొగల్తూరు మండలం పాతపాడులో ఇద్దరు వలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ద్వారకా తిరుమల మండలం పంగిడిగూడెం పంచాయతీ మెట్ట పంగిడిగూడెంలో ఆదివారం హోం మంత్రి తానేటి వనిత ఎన్నికల ప్రచారంలో 'వైసీపీని గెలిపించేందుకు మీరు సిద్ధమా' అంటూ డ్వాక్రా వీవోఏ కొప్పిశెట్టి వెంకటేశ్వరమ్మ ప్రసంగించి కోడ్‌ను ఉల్లంఘించారు.

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినా అధికార పార్టీ నేతలు ఉద్యోగులను తమ ఆధీనంలో ఉన్నట్టు వ్యవహరిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే కొందరి వ్యవహార శైలి ఉంది. వీటిపై టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఎన్నికల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు పట్టణాలు, మండల కేంద్రాల్లో కవాతు నిర్వహిస్తున్నారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీ శ్రేణులను ముందుంచి కవాతు చేపడుతున్నారు. ఏమంటే ఎన్నికలు సజావుగా నిర్వహించేలా సహకరించాలని వారిని కోరినట్టు సమర్థించుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు చూసి ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఎన్నికల నియమావళికి అనుగుణంగా రాజకీయ పార్టీలు సహకరించాలంటూ అఖిల పక్ష నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు. మరోవైపు ఉద్యోగుల విషయంలో హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినా సరే కొందరు అధికార పార్టీకి తొత్తులుగా ఉంటున్నారు. ఈ క్రమంలోనే ఉమ్మడి పశ్చిమ గోదావరిలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు మెమోలు జారీచేశారు.

ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే ఉద్యోగులపైనా చర్యలకు ఎన్నికల సంఘం ఉపక్రమిస్తోంది. ఇప్పటికే అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. సిద్ధం సభకు హాజరయ్యారంటూ వలంటీర్లను తొలగించారు. జిల్లాలో ఉద్యోగులను ఎన్నికల అధికారులు అప్రమత్తం చేశారు. అధికారుల చాంబర్‌లో వున్న సీఎం జగన్ ఫొటోలను తొలగించారు. జగన్ బొమ్మలతో కూడిన ధ్రువీకరణ పత్రాలకు స్వస్తి పలికారు. అయినా సరే కొన్ని శాఖల్లో ఉదాసీనత కనిపిస్తోంది.



పాతపాడులో ఎమ్మెల్యేతో వలంటీర్ల ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తొమ్మిది మంది వలంటీర్ల తొలగింపు

భీమవరం, మార్చి 20 : ఉండి మండలం ఉణుదుర్రు గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న తొమ్మిది మంది వలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్టు రుజువు కావడంతో వారిని తొలగించినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం తెలిపారు. రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు, ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనకూడదని వలంటీర్లకు ఇప్పటికే అధికారులు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. అయినప్పటికి వారు ప్రచారంలో పాల్గొన్నట్లు రుజువు కావడంతో చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

ఎన్నికల ప్రచారంలో వలంటీర్లు !

మొగల్తూరు, మార్చి 20 : మొగల్తూరు మండలం పాతపాడులో ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఇద్దరు గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను జనసేన నాయకులు సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది వైరల్‌గా మారింది. దీనిపై అధికారులు స్పందించాల్సి వుంది.

మద్యం షాపుల్లో సీసీ కెమేరాలు

ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో బిల్లులు ఇస్తున్నారు. మరోవైపు మద్యం అక్రమాలకు తావు లేకుండా సీసీ కెమేరాలు ఏర్పాటుచేశారు. అత్యధికంగా కేసులు విక్రయిస్తే చర్యలు ఉంటాయంటూ హెచ్చరికలు జారీచేశారు. సీసీ కెమేరాలను రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు అనుసంధానం చేశారు. ఎన్నికల సంఘం ఇన్ని విధాలుగా అప్రమత్తమైంది. దీనిని దృష్టిలో పెట్టుకుని అధికార పార్టీకి మద్దతుగా వ్యవహరిస్తే చర్యలు తప్పవంటూ ఎన్నికల సంఘం ఇప్పటికే సంకేతాలు పంపింది.

బరితెగిస్తున్న వలంటీర్లు

భీమవరంలో కొందరు వలంటీర్లు బరితెగిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలు కావడంతో వారిని విధుల నుంచి తొలగించారు. వారివద్ద మొబైల్ ఫోన్‌లో యాప్‌లు పనిచేయకుండా చేశారు. అయినా కొందరు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిసున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నంత వరకు ఉద్యోగులు, వాలంటీర్లు జాగ్రత్త వహించకపోతే చర్యలు తప్పేట్టు లేవు.

సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే..

- చర్యలు తప్పవు : ఎస్పీ అజిత



భీమవరం క్రైం, మార్చి 20 : ఆన్‌లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్‌లు, తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఈ మేరకు ఎస్పీ బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాట్సాప్, ఫేస్‌బుక్ గ్రూపులలో అడ్మిన్ బాధ్యతలను వివరించారు. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని, సోష ల్ మీడియాలో వేధింపులు, ట్రోలింగ్‌లను పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని పేర్కొన్నారు. అసభ్యకర, రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్న వారిని ఐపీ అడ్రస్ గుర్తించి కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

అడ్మిన్ బాధ్యతలు

- వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి గ్రూపులలో ప్రతీ పోస్టుకు అడ్మిన్‌దే బాధ్యత.
- గ్రూప్‌లో యాడ్ చేసే ప్రతీ సభ్యుడి వివరాలు అడ్మిన్‌కు తప్పకుండా తెలిసి ఉండాలి.
- గ్రూపులో ఎవరైనా సభ్యుడు అభ్యంతరకర, తప్పుడు వార్తలు, వదంతులను పోస్టు చేస్తే అడ్మిన్ స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అలాంటి వారిని గ్రూప్ నుంచి తొలగించాలి.
- ఆ వివాదాస్పద పోస్టింగ్‌పై అడ్మిన్ ఏ విధమైన చర్యలు తీసుకోకుంటే అతడిపై చర్యలు తీసుకుంటాం.
- అడ్మిన్ వివాదాస్పద పోస్టు చేస్తే ఐటీ చట్టం, ఐపీసీ సెక్షన్ 153(ఎ) కింద శిక్ష విధిస్తారు. రెండు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది.

వీటిని షేర్ చేయకండి

- విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు సమాచారం, తెలియని సమాచారం., వర్గపోరుకు దారి తీసేవి, మార్ఫింగ్ చేసిన ఫొటోలను షేర్ చేయకండి.

ఆన్‌లైన్ వేధింపులకు..

- ఆన్‌లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్‌లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై పలు సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేస్తారు.
- 67 ఐటీ యాక్ట్ : ఆన్‌లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగులు పాల్పడితే ఈ సెక్షన్ కింద గరిష్ఠంగా ఐదు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించబడును.
- ఐపీసీ సెక్షన్ 354 : ఉద్దేశ పూర్వకంగా ఒక మహిళను లక్ష్యంగా చేసుకుని వేధిస్తే నేరుగా గాని, సోషల్ మీడియా వేదిక ద్వారాగాని అదే పనిగా సంప్రదించడం, వెంట పడటం దూషించడం, అనుమానించడం, వేధించడం వంటివి తీవ్ర నేరంగా పరిగణిస్తారు. ఈ సెక్షన్ కింద గరిష్ఠంగా ఐదేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధిస్తారు.

ఘనంగా దువ్వ వేణుగోపాల స్వామి రథోత్సవం



తణుకు, మార్చి 20 : తణుకు మండలం దువ్వ గ్రామంలో ఉన్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి రథోత్సవం బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాల్లో భాగంగా గ్రామంలోని పురవీధుల గుండా వేలాది భక్తులు నడుమ గోవిందనామ స్మరణలతో రథోత్సవం సాగింది. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి గ్రామంలో స్వామివారికి పొన్నవాహన ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి పిల్లి సూర్యనారాయణ తెలిపారు.

నేడు కొల్లేరు పెద్దింటమ్మ కల్యాణోత్సవం



పెద్దింటిమ్మ, గోకర్ణేశ్వరస్వామి

కైకలూరు, మార్చి 20: కొల్లేటి కోట పెద్దింటి అమ్మవారి కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. కైకలూరు మండలం కొల్లేటికోటలో ఉన్న పెద్దింటమ్మగా పిలువబడే జలదుర్గ అమ్మవారికి కొల్లేటికోటకు రెండు కిలోమీటర్ల దూరంలోని గోకర్ణపురంలో ఉన్న గోకర్ణేశ్వరస్వామి వారికి గురువారం కల్యాణం నిర్వహిస్తారు. గోకర్ణపురం నుంచి పల్లకిలో భక్తుల కోలాహలం, మేళాతాళాల మధ్య స్వామిని ఊరేగింపుగా కొల్లేటికోటకు తీసుకువచ్చి అక్కడ అమ్మవారి సన్నిధిలో నిర్మించిన మండపంలో స్వామివారికి, అమ్మవారికి రాత్రి 12 గంటల సమయంలో కల్యాణం నిర్వహిస్తారు. తొలుత అమ్మవారికి కలువబోనాల గ్రామోత్సవం నిర్వహిస్తారు. పందిరిపల్లిగూడెం గ్రామస్థులు భారీ ప్రభతో చేరుకుంటారు. కొల్లేటికోటలో పెద్దింటమ్మవారిని పెండ్లి కుమార్తెగా, గోకర్ణేశ్వరస్వామివారిని పెండ్లి కుమారుడిగా గురువారం ముస్తాబు చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలు, పచ్చని తోరణాలతో అలంకరించారు. అమ్మవారికి వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ,ప్రసాదం పంపిణీ ఆకివీడుకు చెందిన కొటికలపూడి సూర్యనారాయణ, నాగేశ్వరి దంపతులు నిర్వహించారు.

ఏసీబీ డీఎస్పీగా సుబ్బరాజు బాధ్యతలు



ఏలూరు క్రైం, మార్చి 20 :ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అవినీతి నిరోధకశాఖ డీఎస్పీగా సుబ్బరాజు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. 1995 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన సుబ్బరాజు తూర్పు గోదావరి, కృష్ణాజిల్లాలో ఎస్ఐ, సీఐగా పనిచేసి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఏసీబీ సీఐగా పనిచేశారు. డీఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన విజయవాడ ఏసీబీ డీఎస్పీగా పనిచేశారు. అనకాపల్లి ఎస్‌డీపీవోగా పనిచేశారు. తిరిగి కొద్దినెలల కాలంలోనే ఆయన అక్కడ నుంచి బదిలీ చేసి డీజీపీ కార్యాల యానికి రిపోర్టు చేశారు. తిరిగి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏసీబీ డీఎస్పీగా నియమితులయ్యారు. దీంతో ఆయన బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో అవినీతి అధికారుల సమా చారాన్ని 14400కు గాని, లేదా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏసీబీ డీఎస్పీ నంబర్ 94404 46157, సీఐల సెల్ నెంబర్లు 94404 46158, 94404 46159లకు సమాచారం అందించాలన్నారు. ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో కాని కార్యాలయాల్లో కాని ప్రభుత్వానికి సంబంధించిన పనులు సజావుగా జరుగకుండా అవకతవకలు జరుగుతుంటే సమాచారం అందించవచ్చునన్నారు. ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.



రోగులతో మాట్లాడుతున్న జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ సూర్యనారాయణ

వైద్యుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

ఆకివీడు సీహెచ్‌సీని పరిశీలించిన డీసీహెచ్ఎస్ సూర్యనారాయణ

ఆకివీడు, మార్చి 20: ముప్పయి పడకల ఆసుపత్రిలో నెలకు సాధారణ ప్రసవాలు, శస్త్ర చికిత్సలు ఒక్కటి కూడా జరగకపోవడం, ఓపీ, ఐపీలు తగ్గడంపై జిల్లా వైద్యాధి కారులు మండిపడ్డారు. దీనికి సూపరింటెండెంట్ ప్రశాంత్ అసమర్థతే కారణమన్నారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణులకు ప్రసవాలు చేయకపోగా భీమవరం, విజయవాడ వెళ్ళమనడం క్షమించరాని నేరమన్నారు. ఆకివీడు సీహెచ్‌సీని (ప్రభుత్వాసుపత్రి) జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ వి.సూర్యనారాయణ, జిల్లా ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డాక్టర్ కీర్తిశ్రావణి బుధవారం పరిశీలించారు. ప్రసూతి వైద్య నిపుణులు ఆసుపత్రికి ఉన్నా ప్రసవాలు జరగకపోవడం పద్ధతి కాదన్నారు. సూపరింటెండెంట్ ఉదయం 9 గంటలకు సీట్‌లో కూర్చుంటే మిగిలిన వైద్యులు సక్రమంగా విధులు నిర్వహిస్తారన్నారు. రాత్రి సమయంలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది సక్రమంగా ఉండాలన్నారు. ఈ ప్రాంతం నుంచి ఆత్మహత్య కేసులు అధికంగా వస్తున్నా పోస్టుమార్టం చేసే వాళ్ళు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. రోగుల దగ్గర కేస్ షీట్‌లు పెట్టకుండా వైట్ పేపర్‌పై రాయడాన్ని సూపరింటెండెంట్, వైద్యులపై ఆగ్రహించారు. మత్తు డాక్టర్ లక్ష్మీనారాయణ, జనరల్ మెడిసన్ రాజేష్, ప్రసూతి వైద్య నిపుణులు భాస్కరరావు, స్టాఫ్‌నర్సు జోత్స్న ఉన్నారు.



ముసునూరులో పొగాకు పందిరిపై వేసిన బరకాలు

చిరు జల్లులతో పొగాకు రైతుల్లో ఆందోళన

ముసునూరు, మార్చి 20: వాతావరణం మార్పులు, భారీ వర్షాల హెచ్చరికతో పొగాకు రైతుల్లో ఆందోళన వ్యక్తమౌతోంది. బుధవారం ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురిశాయి. దీంతో పందిళ్ళపై ఉన్న పొగాకు పంటను రైతులు బరకాలు వేసి కప్పారు. మండల వ్యాప్తంగా సుమారు 850 ఎకరాల్లో పొగాకు పంట సాగైంది. 60 శాతం పైగా పంట రైతుల చేతికందగా 35 శాతం పందిళ్ళపై ఉంది. ఇంకా కొంత కోత కోయాల్సి ఉంది. అయితే ఈ ఏడాది నాటు పొగాకు వేసిన తరువాత రబీ సీజన్‌లో అధిక వర్షాల వల్ల ఆర్థికంగా నష్టపోయారు. మరలా వేసిన పంటను సైతం దున్ని ఇతర ప్రాంతాల నుంచి పొగాకు నారును కొనుగోలు చేసి పంట వేశారు. పంట చివరి దశలో పందిళ్ళపై ఉండగా వర్షం కురిస్తే ఆర్థికంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పుట్టి పొగాకు రూ.30 వేలు ధర ఉందని, భారీ వర్షాలు కురిసి పంట తడిస్తే సగం ధర కూడా రాదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ శాఖ సమాచారం మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో ఎం.మధుమోహన్ సూచించారు. ముఖ్యంగా పొగాకు పందిళ్ళపై సాధ్యమైనంత వరకు పరదాలు వేసుకుని పొగాకు తడవకుండా కాపాడుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములకు తీవ్రగాయాలు

ముసునూరు, మార్చి 20: మండలంలోని వలసపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై బుధవారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పి.వాసు తెలిపారు. నూజివీడు మండలం రావిచర్ల గ్రామానికి చెందిన అన్నదమ్ములు మరీదు మోహన్‌కృష్ణ, కిరణ్ ఈ నెల 13న కామవరపుకోట మండలం వీరంపాలెంలో ఒక ఇంటికి వైరింగ్ పనులకు వెళ్లి రాత్రి బైక్‌పై వస్తుండగా వలసపల్లి గ్రామ శివారులో ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో అన్నదమ్ములకు తీవ్ర గాయాలు కాగా వారిని 108లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనపై వీరి పెద్ద సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రంగులు మార్చారు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పెంటపాడు, మార్చి 20: ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. మండలంలో దర్శిపర్రు, రాచర్ల గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు, రావిపాడు వెంకయ్య ఒయ్యేరు కాలువపై ఉన్న వంతెనపై వైసీపీ రంగులు ఉన్నాయంటూ ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు వీటికి రంగులు మార్చి తెల్ల రంగు వేయించారు.







ఇంకా నిర్లక్ష్యమేనా ?

కోడ్ అమల్లో మీనమేషాలు

ఎన్నికల కోడ్ కూసింది నాలుగు రోజులు అవుతోంది. ప్రభుత్వ ప్రచార, సీఎం ఫొటోలు, పథకాలు, రాజకీయ నాయకుల విగ్రహాల ఇలా అన్నింటినీ మూసేందుకు అధికారులు నిమగ్నమయ్యారు. అయినా రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, కనిపిస్తూనే ఉన్నాయి.. వివిధ ప్రభుత్వ పథకాలపై జగన్ ఫొటోలు దర్శనమిస్తున్నాయి..

ఈ గ్రామానికి మినహాయింపా ?



సర్పంచ్ ఇంటిపై ఉన్న బోర్డు



గరువు వంతెనవద్ద ఉన్న జగనన్న బోర్డు

పెనుమంట్ర, మార్చి 20 :ఎన్నికల కోడ్ అమలు చేయవలసిన అధికారులు ఆ గ్రామాన్ని మినహాయించారా అంటూ పలువురు విమర్శిస్తున్నారు. దీనికి కారణం పెనుమంట్ర గరువులో గ్రామ సర్పంచ్ ఇంటిపై ఉన్న బోర్డు తొలగించేందుకు ఉద్యోగులు సాహసించకపోవడమే.. ఇదిలా ఉంటే పెను మంట్రలో శ్రీరామ జన్మభూమి అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఏర్పాటుచేసిన కాషాయ జెండాలను సైతం తొలగించడంతో హిందూ బంధువులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్లిపూడి జుత్తిక గ్రామాల్లో గోడపై వేసిన జైశ్రీరామ్ నినాదాలు సైతం తొలగించారని ఈ సంఘటనపై నియోజకవర్గ ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ నాయకులు తెలిపారు.

పాల ప్యాకెట్లపై సీఎం బొమ్మ



పాలకొల్లు, మార్చి 20 : ఎన్నికల కోడ్ కూసినప్పటికీ కొందరు అధికారులు పట్టించుకున్నట్టు కనపడడం లేదు. గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు ఐసీడీఎస్ ద్వారా సరఫరా చేసే పాల ప్యాకెట్లపై సీఎం జగన్ బొమ్మ ముద్రించి పంపిణీ చేస్తారు.. ఐతే ఎన్నికల కోడ్ నేపథ్యంలో సీఎం బొమ్మతో ఉన్నపాల ప్యాకెట్ల సరఫరా చేయడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. సంబంధిత అధికారి వివరిస్తూ ఈ పాల ప్యాకెట్లు ఎన్నికల కోడ్ రాక ముందుగా సరఫరా చేసినవని, కోడ్ వచ్చిన అనంతరం నిబంధనల మేరకు పాల ప్యాకెట్లు, చెక్కీలు వంటివి సరఫరా చేస్తామని తెలిపారు.





టి.నరసాపురం మండలంలో బిగిస్తున్న విద్యుత్ మీటర్లపై జగన్ ఫొటో, నవరత్నాల పథకం..

విద్యుత్ మీటర్లపైనా జగన్ బొమ్మ..!

టి.నరసాపురం, మార్చి 20 : టి.నరసాపురం మండలం అప్పలరాజుగూడెం గ్రామంలో వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకంలో భాగంగా జగన్ ఫోటోతో పాటు నవరత్నాల పథకాలను తెలియజేసే విధంగా ఉన్న ఫోటోలు ఉన్న విద్యుత్ మీటర్లను బిగిస్తున్నారు. దీనిపై విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావును వివరణ కోరగా ఎన్నికల కోడ్‌కు ముందే ఈ పనులు ప్రారంభమయ్యాయన్నారు. సిబ్బందిని ఏర్పాటు చేసి ఎన్నికల నియమాలను అనుసరించి వాటిని మూయించే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పథకం కింద మండలంలో 10 వేల మీటర్లు మంజూరైతే ఇప్పటివరకు మక్కినవారిగూడెం, బండివారిగూడెం, అప్పలరాజుగూడెం తదితర గ్రామాల్లో దాదాపు 4 వేల మీటర్లు బిగించారన్నారు.

పోలవరంలో మండల సర్వసభ్య సమావేశం !

పోలవరం, మార్చి 20 : పోలవరం మండలంలో ఎన్నికల కోడ్‌కి విరుద్ధంగా అధికారులు బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి స్థానిక ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అధ్యక్షత వహించి పలు సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ ప్రతినిధులతో సమావేశాలు, సమీక్షలు నిర్వహించకూడదు. నియమావళిని అతిక్రమించి సమావేశం నిర్వహించడంపై మండల ప్రజా పరిషత్ అధికారిణి జి.శ్రీనుని వివరణ కోరగా కొత్తగా విధాన పరమైన నిర్ణయాలు ఏమీ తీసుకుకోకుండా సమావేశాలు నిర్వహించుకోవచ్చునని అన్నారు. అయితే అధికార పార్టీ



ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి సర్వసభ్య సమావేశం నిర్వహించడం పట్ల పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

36,146 పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌లు తొలగింపు

ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరుసిటీ, మార్చి 20: సార్వత్రిక ఎన్నికల కోడ్ సందర్భంగా ఏలూరు జిల్లాలో రాజకీయ ప్రకటనలకు సంబంధించి ఇప్పటివరకు 36 వేల 146 పోస్టర్లు, బ్యానర్లు, ఫొటోలు తొలగించినట్టు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఫొటోలతో కూడిన 1,445 వాల్ రైటింగ్స్, 8,336 పోస్టర్లు, 8,319 బ్యానర్లు, 3,488 హోర్డింగ్‌లు, జెండాలు వంటివి మొత్తం 21 వేల 581 తొలగించారన్నారు. ప్రైవేటు ప్రదేశాల్లో ఉన్న 1259 వాల్ రైటింగ్స్, 5824 పోస్టర్లు, 4875 బ్యానర్లు, 2570 హోర్డింగ్‌లు , జెండాలు వంటివి మొత్తం 14 వేల 558 తొలగించారన్నారు.

రొయ్య ధర ఢమాల్ !

ఆకివీడు రూరల్ మార్చి 20 : రొయ్య ధరలు పడిపోవడంతో ఆక్వా రైతులు మరోమారు నష్టాల పాలయ్యారు. అధికారులు ఎన్నికల హడావుడిలో ఉంటే ఇదే అదనుగా ట్రేడర్స్ సిండికేట్‌గా మారి ధరలను తగ్గించడంతో పాటు ఉత్పత్తులను కొనుగోలు చెయ్యడానికి ఆసక్తి చూపించకపోవడంతో రైతులు ఒక్కసారిగా నష్టాల పాలవుతున్నారు. ట్రేడర్స్ సిండికేట్‌గా మారి రొయ్యలు ఉత్పత్తి తక్కు వగా ఉన్నప్పటికి ధరలు అమాంతం తగ్గించేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఆక్వా సాగులో ప్రధానంగా డిసెంబరు నుంచి జూన్ మధ్య కాలాన్ని గోల్డెన్ సమయంగా భావిస్తారు. ఈ సమ యంలో సాగు చేస్తే నష్టాలు రావని రైతుల నమ్మకం. గతంలో 100 కౌంటు నుంచి 90 కౌంటుకు మధ్య 20 రూపాయలే తేడా ఉండేదని ప్రస్తుతం 70 కౌంటు వరకు కేవలం రూ.10 మాత్రమే వేరి యేషన్ చూపిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరుకు ఉందని రైతులు సంప్రదిస్తే తమ వద్దే సరుకు ఉందని బెట్టు చేస్తున్నారు. రైతులు బతిమాలాడుతుంటే తక్కువ ధర కోట్ చేసి మోసం చేస్తున్నారని వాపోతున్నారు.

ఆక్వా ట్రేడర్స్ మాయాజాలం
15 రోజులలో రూ.40 తగ్గింపు
నష్టాలు పాలైన రైతులు
పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

	15 రోజుల క్రితం	ప్రస్తుతం
100 కౌంటు	రూ.240	రూ.200
90 కౌంటు	రూ.250	రూ. 210
80 కౌంటు	రూ.270	రూ. 220
60 కౌంటు	రూ.320	రూ. 270
40 కౌంటు	రూ.420	రూ. 340
30 కౌంటు	రూ.490	రూ. 450





రైతులను దోచేస్తున్న ట్రేడర్స్

ఎన్నికల హడావుడిలో అధికార యంత్రాంగం తలమునకలై ఉండగా ఇదే అదనుగా ట్రేడర్స్ ఆక్వా రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. ధరలను అమాంతం తగ్గించేసి సరుకు కొనుగోలు చేయకుండా నష్టాలపాలు చేస్తున్నారు. కేవలం పదిరోజులలో ధరలు అమాంతం తగ్గిపోయాయంటే వ్యాపారస్తుల మాయాజాలమే. అధికారులు రైతులను ఆదుకోవాలి.

-పిల్లా బాబులు, ఆక్వారైతు మాదివాడ



సిండికేట్ అయిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

రైతులు నష్టాలబాట పడుతున్నారంటే వ్యాపారస్తులే కారణం. సీడ్, ఫీడ్ అమ్మేవారే కాదు.. కొనుగోలు చేసేవారు సిండికేట్‌గా మారి ఆక్వా రైతులను నష్టాల పాలు చేస్తున్నారు. వ్యాపారస్తులపై ప్రభుత్వ యంత్రాంగం సరియైన పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టమొచ్చినట్లు దోచేస్తు న్నారు. సిండికేట్ అయి ధరలు తగ్గించిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి.

-భూపతిరాజు తిమ్మరాజు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు

క్రైం కార్నర్

వివాహేతర సంబంధం అనుమానంతో గొడ్డలితో దాడి



తీవ్రంగా గాయపడిన కృష్ణ

వేలేరుపాడు, మార్చి 20 : వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో ఒక వ్యక్తిపై మరో వ్యక్తి గొడ్డలితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన వేలేరుపాడు మండలం కొత్తూరు గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. వేలేరుపాడు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇంటికి పక్క గ్రామమైన తూర్పుమెట్ట గ్రామానికి చెందిన చిచ్చడి కృష్ణ అనే వ్యక్తి తరచుగా వస్తూ ఉండేవాడు. తన భార్యతో కృష్ణకు వివాహేతర సంబంధం ఉందనే అనుమానం ఆ వ్యక్తికి కలిగింది.ఈ క్రమంలో మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో కొత్తూరు వచ్చి వెళుతున్న కృష్ణపై గొడ్డలితో దాడి చేశాడు. తలపై తీవ్ర గాయం అవ్వడంతో స్థానికులు కృష్ణను వేలేరుపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టుగా ఎస్ఐ తెలిపారు.కృష్ణ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.


ఫ్లెక్సీ పెడుతుండగా విద్యుత్ షాక్.. యువకుడు మృతి



సాలా కృష్ణ(ఫైల్)

పాలకొల్లు రూరల్, మార్చి 20 : మండలంలోని లంకలకోడేరు గ్రామంలో మంగళవారం రాత్రి విద్యుత్ షాక్‌కు గురై సాలా కృష్ణ (21) అనే యువకుడు మరణించినట్టు పాలకొల్లు రూరల్ హెడ్ కానిస్టేబుల్ రాంబాబు తెలిపారు. కృష్ణ తన మిత్రుడు టీస్టాల్ పెట్టుకుంటున్న నేపథ్యంలో అక్కడ ఫ్లెక్సీ పెడుతుండగా ఫ్లెక్సీ రాడ్లు విద్యుత్ తీగలకు తగలడంతో షాక్ కొట్టడంతో అక్కడి కక్కడే మరణించాడు. మరో యువకుడు అరుణ్ కుమార్‌కు స్వల్ప గాయా లవడంతో పాలకొల్లులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు మృతుడు కృష్ణ సోదరుడు సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొని యువకుని మృతి



మృతి చెందిన రమేష్.. చికిత్స పొందుతున్న చిన్నారి



ఏలూరు క్రైం, మార్చి 20 :కూలి పనుల కోసం తుని వెళ్ళి తిరిగి తన స్వగ్రామానికి మోటారు సైకిల్‌పై వెళ్తుండగా జాతీయ రహ దారిపై ఆగి ఉన్న లారీని ఢీకొని ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పల్నాడు జిల్లా చవలపురం మండలం వెలమావారి పాలేనికి చెందిన ఉయ్యాల రమేష్ (28) కూలిపనుల నిమిత్తం కొంతకాలం క్రితం తుని వెళ్లాడు. బుధవారం ఉదయం మోటారు సైకిల్‌పై తన భార్య, కుమార్తెతో కలిసి స్వగ్రామానికి వెళ తుండగా ఏలూరు సమీపంలోని మెయిన్ బైపాస్ రత్నాస్ హోటల్ వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొన్నాడు. దీంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందగా భార్య, కుమార్తె స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ సమాచారం ఏలూరు రూరల్ ఎస్ఐ రాజారెడ్డి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

యువకుడి అనుమానాస్పద మృతి

ఏలూరు క్రైం, మార్చి 20 : ఒక యువకుడు అనుమానాస్పద స్థితిలో రైలు పట్టాలపై మృతి చెందాడని ఏలూరు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ నంబూరి ఆదినారాయణ తెలిపారు. కృష్ణా జిల్లా తేలప్రోలుకు చెందిన మంగదుడ్డి సుధాకర్‌కు భార్య రజని, ఇద్దరు కుమారులు ఉన్నారు. కూలిపనులు చేస్తూ జీవిస్తున్నాడు. బుధవారం ఉదయం అతను తేలప్రోలు రైల్వేస్టేషన్ రైల్వే గేటు వద్ద రైలు ప్రమాదంలో మృతి చెంది ఉన్నాడు. ఈ సమాచారం ఏలూరు రైల్వే పోలీసులకు అందడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

భార్యా భర్తల మధ్య గొడవ.. భార్య ఆత్మహత్య

భీమవరం క్రైం, మార్చి 20 : భార్యభర్తల మధ్య తగాదాల కారణంగా మనస్థాపానికి గురైన ఒక మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భీమవరం వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను తెలిపిన వివరాలు ప్రకారం నర్సయ్య అగ్రహారానికి చెందిన కలిగి శ్రీలత (26)కు అదే ప్రాంతానికి చెందిన తాపీ మేస్త్రీ రమేష్‌తో 2016లో ప్రేమ వివాహం జరిగింది. వారికి ఇద్దరు సంతానం. బుధవారం రమేష్ పని నుంచి మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో భార్య శ్రీలత సమీపంలోని పుట్టింటికి వెళ్లడంతో అక్కడకు వెళ్లి ఇంటికి తీసుకు వచ్చాడు. ఇద్దరి మధ్య మాటమాట పెరగడంతో బంధువులు ఇంటికి చేరుకున్నారు. వారిద్దరికి సర్ధిచెప్పారు.అనంతరం రమేష్ బెడ్‌రూమ్‌లో ఉండగా శ్రీలత వంటింట్లోకి వెళ్లి ఇనప గడ్డర్‌కు చున్నీతో ఉరి వేసుకుంది. ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో రమేష్ వెళ్ళి చూసేసరికి ఆమె వేలాడుతూ కనిపించింది. కిందకు దించి ఆసుపత్రికి తీసుకువెళ్ళగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తల్లి మహాలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి..కేసు నమోదు

భీమవరం క్రైం, మార్చి 20 : విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై ఒక వ్యక్తి దాడి చేసినట్లు ట్రాఫిక్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారని టూటౌన్ ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం అంబేడ్కర్ సెంటర్‌లో విజయ్‌కుమార్ విధులు నిర్వహిస్తున్న సమయంలో దీప్‌సాయి అనే వ్యక్తి మరో వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై ట్రాఫిక్ ఉల్లంఘన చేశాడు. దీంతో ట్రాఫిక్ కానిస్టేబుల్ వారిని కేక వేశాడు. కొంత దూరం వెళ్లి వెనక్కి వచ్చి దీప్‌సాయి ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి చేశాడు. దీనిపై విజయ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బాలికను వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

ఉండి, మార్చి 20 : మైనర్ బాలికను వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఉండి పోలీసులు తెలిపారు. ఉండి మండలం ఉణుదుర్రు గ్రామానికి చెందిన మాండ్రు జయరాజుకు బంధువైన మైనర్ బాలికను యండగండి గ్రామానికి చెందిన ఓగిరాల చంటి అనే వ్యక్తి ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానంటూ వెంటపడి వేధిస్తున్నాడు. పెళ్లికి ఒప్పుకోకపోతే చంపుతానని బెదిరిస్తున్నట్లు బాలిక జయరాజుకు చెప్పడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

వైసీపీ నాయకుడి కార్యాలయంలోనే పేకాట

తాడేపల్లిగూడెం రూరల్, మార్చి 20: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడే స్వయంగా పేకాట కేంద్రం నిర్వహిస్తూ పోలీసులకు అడ్డంగా దొరికిన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వైసీపీ నాయకుడు, రైతు సలహా కమిటీ జిల్లా అధ్యక్షుడు కైగాల శ్రీనివాసరావు తాడేపల్లిగూడెం వార్పురోడ్డులోని తన కార్యాలయంలో కొంత మందితో కలిసి పేకాట ఆడుతున్నాడు. పోలీసులకు సమాచారం అందడంతో పట్టణ ఎస్ఐ సుధాకరరెడ్డి సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడి చేశారు. శ్రీనివాసరావుతోపాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.14,130 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వివరించారు.



మాటల్లో పెట్టి కొట్టేస్తారు !

తస్మాత్.. జాగ్రత్త.. నరసాపురంలో సెల్ ఫోన్ల చోరీ

- నరసాపురం మునిసిపాల్టీలో డ్రైవర్‌గా పనిచేస్తున్న చిత్రసేన్ బుధవారం విధులకు హాజరవుతుండగా నడుచుకుంటూ ఇద్దరు వచ్చారు. తమ పిల్లవాడు రాత్రి రుస్తుంబాద జాతరకు వెళ్లి ఇంటికి రాలేదని ఒకసారి ఫోన్ ఇస్తారా అని అడిగారు. చిత్రసేన్ ఫోన్ ఇవ్వగానే ఇద్దరూ ఒక్కసారిగా ఉడాయించారు. కేకలు వేసి వారిని పట్టుకునే ప్రయత్నం చేసేలోపు వీధి సందుల గుండా పారిపోయారు. చిత్రసేన్ వెంటనే పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.
- గత నెలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక నాయకుడు మునిసిపల్ కార్యాలయం నుంచి నడుచుకుంటూ వస్తుండగా వెనుక నుంచి వచ్చి ఒకడు భుజం తట్టాడు. వెనుక తిరిగి చూసేసరికి కంట్లో ఇసుక కొట్టిపై జేబులోని ఫోన్ తీసుకుని పారిపోయాడు.
- ఆర్టీసీ బస్టాండ్ దగ్గర చినమామిడిపల్లికి చెందిన వ్యక్తి బస్సు ఎక్కుతుండగా కింద రూ.20 పడ్డాయని చెప్పాడు. అతను ఒంగి డబ్బులు తీసుకునే లోపు ముందు జేబులోంచి ఫోన్ తీసుకుని పారిపోయాడు.

నరసాపురం, మార్చి 20 : ఇలా చెప్పుకుంటూ పోతే నరసాపురం పట్టణంలో ఇటీవల అనేక ఫోన్లు చోరీకి గురయ్యాయి. ఒక ముఠా ఫోన్లనే టార్గెట్ చేస్తూ చోరీలు చేస్తున్నది. ప్రధానంగా ఫోన్లు చూస్తూ నడుచుకుంటూ వెళ్లేవారు.. ముందు జేబులో పెట్టుకుని నడిచే వారు.. బ్యాగుల్లో పెట్టుకుంటూ బస్సు ఎక్కే ప్రయాణికుల నుంచి కొట్టేస్తున్నారు. కొత్త ఫోన్లు, ఖరీదైనవైతే వెంటనే బాధితులు పోలీసుల్ని ఆశ్రయిస్తున్నారు. లేకపోతే బయటకు చెప్పితే ఎక్కడ పరువుపోతుందోనని వదిలేస్తున్నారు. దీన్నే దొంగలు తమకు అనుకూలంగా మల్చుకుంటున్నారు. గతంలో పట్టణంలో చైన్ దొంగతనాలు జరిగేవి. గతేడాది పదికి పైనే జరిగాయి. తాజాగా సెల్‌ఫోన్ల చోరీలు ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. మరోవైపు పట్టణంలో సీసీ కెమెరాలు చాలా వరకు పని చేయడం లేదు. ఎక్కడైతే కెమెరాలు పని చేయడం లేదో ఆ ప్రాంతంలోనే చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీనిపై పోలీసులు మాత్రం నిఘా పెట్టి త్వరలో పట్టుకుంటామని చెప్పడం గమనార్హం.

ఫ్లయింగ్ స్క్వాడ్, ఎంసీపీ బృందాలు విస్తృతంగా పర్యటించాలి : కలెక్టర్

భీమవరం, మార్చి 20 :ఫ్లయింగ్ స్క్వాడ్, ఎంసీపీ బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతరం విస్తృతంగా పర్యటించాలని కలెక్టరు సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సంబంధిత జిల్లా అధికారులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్యతో కలిసి సమావేశం నిర్వహించారు. సీ-విజిల్ ద్వారా అందే ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరిం చాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, అవి ఏ విధంగా పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్టుల నుంచి ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ప్రతి క్షణం ఉల్లంఘ నలకు తావులేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ కానాల సంగీత్‌మాధుర్, జిల్లా అధికారులు, ఎన్నికల సూపరింటెండెంట్ సీహెచ్. దుర్గాప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా గారపాక

తాడేపల్లిగూడెం అర్బన్, మార్చి 20: నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జీ అన్నారు. నియోజకవర్గ తెలుగు యువత జనరల్ సెక్రటరీగా నియమితులైన గారపాక మూర్తికి బాబ్జి నియామక పత్రాన్ని అందించారు. పోతుల అన్నవరం, పరిమి రవికుమార్, కిలపర్తి వెంకట్రావు, పసలపూడి రాంబాబు, ముత్యాల సత్యనారాయణ, వట్టూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సీఐటీయూ శిక్షణ తరగతులు

తణుకు, మార్చి 20: సీఐటీయూ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 22 నుంచి 24 వరకు విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ పిలుపునిచ్చారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో యూనియన్ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంపద సృష్టికర్తలైన కార్మికులకు నేటికీ కనీస వేతనం, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు అమలు చేయడం లేదన్నారు. నాయకులు ఆదినారాయణబాబు, గుబ్బల గోపి, దక్షిణమూర్తి, అజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు ట్రస్టు ఆసుపత్రికి ప్రత్యేక వైద్య నిపుణులు

పెంటపాడు, మార్చి 20: అలంపురం ట్రస్టు ఆసుపత్రికి ఈనెల 21న రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రి నుంచి ప్రత్యేక వైద్య నిపుణులు వస్తున్నట్లు ట్రస్టు చైర్మన్ కొలనువాడ పెదకృష్ణంరాజు తెలిపారు. ఎముకలు, కీళ్ళు, జనరల్ సర్జన్, చర్మ వ్యాధులు, ఊపిరి తిత్తులు, చెవి, ముక్కు, గొంతు సంబంధ వైద్య నిపుణులు ఉచితంగా వైద్య సేవలందిస్తారన్నారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు, ఈసీజీ, టూడీ ఎకో, అల్ట్రాసౌండ్ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు.

సోమేశ్వరస్వామికి డీఎస్పీ దంపతుల పూజలు



భీమవరంటౌన్, మార్చి 20 : పంచారామ క్షేత్రమైన గునుపూడి సోమేశ్వరస్వామిని బుధవారం డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి దంపతులు దర్శించుకుని పూజలు చేశారు. అర్చకుడు చెరుకూరి రామకృష్ణ ఆయన కుటుంబసభ్యుల పేరిట పూజలు చేసి ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం తరఫున శేషవస్త్రాన్ని ప్రసాదాన్నిఅందించారు.

'సార్వత్రిక ఎన్నికలకు ప్రజలు సహకరించాలి'



తాడేరులో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

భీమవరం క్రైం, మార్చి 20 : ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని భీమవరం రూరల్ సీఐ వై.సత్యకిషోర్ తెలిపారు. భీమవరం అసెంబ్లీ నియోజకవర్గం, భీమవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల చినరంగని పాలెం, తాడేరు, ఇందిరమ్మ కాలనీ, గాంధీనగర్ పరిధిలో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మార్చ్‌లో భీమవరం రూరల్ సీఐ వై.సత్యకిషోర్, ఎస్ఐ బి.రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉండిలో కార్ల తనిఖీలు

ఉండి, మార్చి 20: ఎన్నికల నేపథ్యంలో అధికారులు సూచనలతో అంతా అప్రమత్తమయ్యారు. బుధవారం ఉండి-ఆకివీడు రోడ్డులోని పయనిస్తున్న కార్లను అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది. కార్లు వెనుక భాగాన డిక్కీలను తెరిచి వాటిని పరిశీలించారు. ఏఎస్ఐ ఆకురాతి సూర్యనారాయణ, ఎంపీడీవో రవీంద్ర తదితరులు ఉన్నారు.

'ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం'

భీమవరంటౌన్, మార్చి 20 : ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని ప్రయాణికులు ఆర్టీసీని ఆదరించాలని డిపో మేనేజర్ పీఎస్ వి.ఎం.సత్యనారాయణ మూర్తి అన్నారు. లక్కీడిప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన విజేతల ఎంపిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భీమవరం నుంచి ఏలూరు, జంగారెడ్డిగూడెం, నరసాపురం (మత్స్యపురి), తాడేపల్లిగూడెం (గణపవరం) గిఫ్ట్ బాక్స్‌లలోని టిక్కెట్లను డ్రా తీసి లక్కీడిప్ ద్వారా ఒక్కో రూట్ నుంచి ఇద్దరు చొప్పున విజేతలను ఎంపిక చేసి ఫోన్ ద్వారా వారికి తెలిపి బహుమతులు అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ సురేష్ సూపర్‌వైజర్స్, ప్రయాణికులుఉ, డ్రైవర్లు కండక్టర్లు పాల్గొన్నారు

సినీ హీరో శోభన్‌బాబుకు ఘన నివాళి



శోభన్‌బాబు చిత్రపటం వద్ద సభ్యుల నివాళి

భీమవరం అర్బన్, మార్చి 20: అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో నటభూషణ్ శోభన్‌బాబు వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. భీమవరంలో తొలుత శోభన్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవా సమితి కన్వీనర్ భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ కుటుంబకథా చిత్రాలకు కథానాయకుడిగా శోభన్‌బాబు నటన ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కంచర్ల భాస్కరరావు గుప్తా, బొండా రాంబాబు, స్వాతి భాస్కరరావు, అడ్డాల సత్యనారాయణ, కారుమూరి సుబ్బారావు, ఆటో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కనక దుర్గమ్మ ఆలయ కల్యాణోత్సవాలు ప్రారంభం

పాలకొల్లుఅర్బన్, మార్చి 20 : స్థానిక యడ్లబజారులో వున్న కనకదుర్గమ్మ ఆలయ కల్యాణోత్సవాలు ప్రారంభమయ్యాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. పూజలను భీమవరానికి చెందిన బ్రహ్మశ్రీ యావని వేంకట రామచంద్రసోమయాజులు ఆధ్వర్యంలో దేవరకొండ భాస్కర శర్మ బ్రహ్మత్వంలో అర్చకులు మోగంటి వెంకట రమణ కల్యాణోత్సవాలను ప్రారంభించారు.

ఆలయ హుండీల దొంగలకు శిక్ష

ఆచంట, మార్చి 20 :ఆచంట మండలంలోని ఆలయంలో హుండీలు పగులగొట్టి సొమ్ములు దొంగిలించిన ఇద్దరికి బుధవారం కోర్టు శిక్ష విధించినట్టు ఆచంట ఎస్ఐ రాజ్‌కుమార్ తలిపారు. ఆచంట పుంతలో ముసలమ్మ ఆలయంలో మూడు నెలల క్రితం ద్వారంపూడి హుస్సేన్ రెడ్డి, పిట్టా దీపక్ నగదు దొంగిలించారని వారి నుంచి నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని వివరించారు. ఇరువురికి శిక్ష పడినట్టు తెలిపారు.

సంక్షిప్త సమాచారం..

- **తాడేపల్లిగూడెం అర్బన్, మార్చి 20:** పట్టణంలోని 25వ వార్డులో నిర్వహించిన టీడీపీ, జనసేన, బీజేపీ ఆత్మీయ సమ్మేళనానికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
- నరసాపురం టౌన్ : పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ పీహెచ్‌సీలో బుధవారం సురక్ష మెడికల్ క్యాంపులో భాగంగా డాక్టర్ పి.సోనియా రోగుల్ని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.
- నరసాపురం రూరల్ : వాతావరణం కేంద్రం వడగాళ్ల వాన పడే ప్రమాదం ఉందని సూచించడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ ఏడీఈ డాక్టర్ అనిల్‌కుమారి కోరారు.
- ఆచంట : ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు కోడేరు, భీమలాపురంలో ఎన్నికల శంఖారావం పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు.



మహిళలను జనసేనలోకి ఆహ్వానిస్తున్న అంజిబాబు, పెదమామిడిపల్లిలో నిమ్మల సూర్యకుమారి ప్రచారం, టీడీపీలో చేరిన బీసీ నేతలు

దుష్టపాలనను సాగనంపుదాం

» జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి చిన్నబాబు

భీమవరం మార్చి 20(ఆంధ్రజ్యోతి) :రాష్ట్రంలో దుష్టపాలనను అంతమొందించాలని జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి చిన్నబాబు పిలుపునిచ్చారు. తెలుగుదేశం-జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పులపర్తి ఆంజిబాబు సమక్షంలో స్థానిక 21వ వార్డులో పలువురు జనసేనలో చేరారు. చిన్నబాబు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా జనసేనలో చేరుతున్నారన్నారు. కూటమి ఏర్పడిన తర్వాత వైసీపీలో వణుకు ప్రారంభమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ పెడుతున్న ఇబ్బందులు తారస్థాయికి చేరిపోయాయన్నారు. స్వచ్ఛమైన పాలన అందించడానికి కూటమి విజయానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. జనసేన రాజకీయ వ్యవహారాల సభ్యుడు కనకరాజు సూరి, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ప్రత్తి హరి, మాజీ కౌన్సిలర్ తాతరాజు, రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ బండి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తొలుత భీమవరం పట్టణ టీడీపీ నాయకులు భూపతిరాజు కృష్ణవర్మ, చెన్నమనాయుడు, బుర్ర సూరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భీమవరంటౌన్ : రాష్ట్రం వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్రాహ్మణులు చాలా ఇబ్బందులు పడ్డారని బ్రాహ్మణ కార్పొరేషన్ వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక బ్రాహ్మణ కార్పొరేషన్ మంచి అభివృద్ధిలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుం టామని మాజీ ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు అన్నారు. జనసేన పార్టీ కార్యాయలంలో తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా నరసాపురం పార్లమెంట్ కార్యవర్గ సమావేశం, తెలుగు దేశం జనసేన బిజెపి పార్టీల బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

డాక్టర్ నిమ్మలను గెలిపించండి : సూర్యకుమారి

పాలకొల్లు రూరల్/యలమంచిలి, మార్చి 20 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరికీ అందుబాటులో ఉండే టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ నిమ్మల రామానా యుడును గెలిపించుకో వాలని ఎమ్మె ల్యే నిమ్మల రామానాయు డు భార్య సూర్యకు మారి పిలుపునిచ్చారు. 'మన పాలకొల్లు-మనరామానాయుడు' అనే పిలుపుతో పాలకొల్లు మండలంలోని పెదమామిడిపల్లి, దిగమర్రు గ్రామాల్లో బుధవారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు కర్నేని రోజారమణి, గ్రామ నాయకులు కృష్ణమోహన్, పెద్దిరాజు తమ్మినీడి చంద్రశేఖర్, రాజేష్, డేవిడ్ రాజు, ద్రాక్షారపు జ్యోతి, మల్లేశ్వరి, పురువు సుజాత పాల్గొన్నారు.

టీడీపీలో భారీగా చేరికలు

ఇరగవరం, మార్చి 20 :ఐదేళ్ళ వైసీపీ పాలనలో బీసీలంతా విసిగిపోయారని తణుకు మాజీ ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇరగవరం శివారు చిన్న రాముని చెరువు, పిల్లివారిపాలెం గ్రామాలకు చెందిన వందలాది కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ గ్రామ పెద్దలు డాక్టర్ దొమ్మేటి సుధాకర్, గోపిశెట్టి రామకృష్ణ, వేంద్ర నాగు, బొంతు శ్రీను, పార్టీ గ్రామ అధ్యక్షుడు జనార్దన్ పాల్గొన్నారు.

6 నెలల్లో రహదారి సమస్య పరిష్కారం : బొలిశెట్టి



గాజు గ్లాసును చూపిస్తున్న నాయకులు

పెంటపాడు/తాడేపల్లిగూడెంరూరల్/అర్బన్, మార్చి 20: ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లో పెంటపాడు మండలం పడమరవిప్పర్రు గ్రామానికి రహదారి సమస్య పరిష్కరిస్తానని నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. బుధవారం గ్రామంలో జనసేన నాయకుడు గంటా సుబ్రహ్మణ్యం ఆధ్వ ర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి చెరువు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్‌ను మారుస్తానన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ శ్రీనివాస్‌ను గెలిపించాలన్నారు. కిలపర్తి వెంకట్రావు, పుల్లా బాబి తదితరులు పాల్గొన్నారు.

- నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం కృష్ణాయపాలెం, జగన్నాథపురం గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి మాట్లాడారు.

జనసేనలో చేరికలు

తాడేపల్లిగూడెం పట్టణంలో వైసీపీ నేత నాగుతో పాటు పలువురు బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

'సీ-విజిల్' యాప్‌పై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ఆర్వో స్వామినాయుడు

ఆచంట, మార్చి 20 : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కొత్తగా ఏర్పాటు చేసిన సీ-విజిల్ యాప్‌పై అధికారులందరికి అవగాహన ఉండాలని ఎన్నికల ఆర్వో వి.స్వామినాయుడు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం సీ విజిల్ యాప్‌పై మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై సచివాలయ సిబ్బంది, వీఆర్వో, కార్యదర్శులకు అవగాహన కల్పించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎక్కడైనా తాయిలాలు పంపిణీ, ఫ్లెక్సీలు వంటివి ఎక్కడైనా ఉంటే సీవిజిల్ యాప్‌కు సమాచారమిస్తే తక్షణం అక్కడకు ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌ను పంపించి చర్యలు తీసుకుంటామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. సమావేశంలో తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

- పెనుమంట్ర : ఎన్నికలు నియమావళిని తూచా తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత బూత్ లెవెల్ అధికారి నుంచి మండల స్థాయి అధికారి వరకు ఉందని ఆచంట ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్వామినాయుడు అన్నారు. బుధవారం అభివృద్ధి అధికారి కార్యాలయం సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంకా ఎక్కడైనా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఉంటే తక్షణమే తొలగించాలని హెచ్చరించారు. తహసీల్దార్ లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో పద్మజ, నోడల్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.
- పెంటపాడు : ఎన్నికల ప్రవర్తనా నియమావళి గ్రామాల్లో సక్రమంగా అమలు జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహసీల్దార్ ఎన్. సురేష్‌బాబు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వీఆర్వోలు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికలకు సంబంధించిన సీ-విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఎంపీడీవో సీహెచ్.బాలాజి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.
- గణపవరం : ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని నిడమర్రు సీఐ ఎంవీ.సుభాష్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గణపవరం సెంటర్‌లో గణపవరం ఎస్ఐ వెంకటేశ్వరరావు, పోలీసు సిబ్బందితో కలిసి ఓటుహక్కుపై అవగాహన నిర్వహించారు.
- తాడేపల్లిగూడెం రూరల్ : ప్రజలందరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని రూరల్ సీఐ రమేష్ సూచించారు. ఎన్నికల అప్రమత్తతపై తాడేపల్లిగూడెం మండలంలో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎవరికైనా ఇబ్బంది తలెత్తితే సమాచారం అందించాలన్నారు. ఎస్ఐ సురేష్, పారా మిలిటరీ సిబ్బంది పాల్గొన్నారు.
- పెనుగొండ : ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో ఎన్నికల అధికారులు ఇంటింటా పర్యవేక్షణ చేస్తున్నారు. పెనుగొండ మండలం దొంగరావుపాలెంలో బుధవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం అధికారి పి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఇళ్ల వద్ద ఉన్న రాజకీయ నాయకుల పోస్టర్‌లను తొలగించేలా చర్యలు చేపట్టారు.

ప్రశాంతంగా పదో తరగతి ఇంగ్లీష్ పరీక్ష

ఆకివీడు/ఆచంట/వీరవాసరం/ఉండి/పాలకోడేరు/నరసాపురం రూరల్/పాలకొల్లు అర్బన్/మొగల్తూరు, మార్చి 20: పదో తరగతి ఇంగ్లీషు పరీక్ష మూడోరోజు బుధవారం ప్రశాంతంగా జరిగింది. ఆకివీడు మండలంలోని నాలుగు సెంటర్లలో 809 మందికి 761 మంది పరీక్ష రాశారు. 48 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ ఆయా పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఆచంట మండలంలో 540 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 12 మంది గైర్హాజరు కాగా 37 మంది ప్రైవేట్ విద్యార్థులకు 20 మంది గైర్హాజరైనట్టు ఎంఈవోలు ఎ. ఉషారాణి, రాజేంద్రప్రసాద్ తెలిపారు. వీరవాసరం మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలకు సంబంధించి 729 మందికి 15 మంది గైర్హాజరయ్యారు. గతంలో ఆంగ్ల పరీక్ష ఫెయిలైన విద్యార్థులు 36 మంది ఏడుగురు మాత్రమే హాజరయ్యారని ఎంఈవో ఎం.శివన్నారాయణ తెలిపారు. ఉండి మండలంలో ఐదు సెంటర్లకు సంబంధించి 592 మందికి 23 మంది గైర్హాజరయ్యారని ఎంఈవో జ్యోతి తెలిపారు. పాలకోడేరు మండలంలో 642 మందికి 34 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈవో పీవీఎస్ నాగరాజు తెలిపారు. నరసాపురం పట్టణ, మండలంలో 1,761 మందికి 42 మంది గైర్హాజరైనట్లు ఎంఈవో పుష్పరాజ్యం తెలిపారు. పాలకొల్లు పట్టణం, మండలంలో 2,137 మందికి 106 మంది గైర్హాజరయ్యారని ఎంఈవో కార్యాలయ అధికారి తెలిపారు. మొగల్తూరు మండలంలో 851 మందికి 820 మంది హాజరయ్యారని ఎంఈవో శ్యామ్యూల్ జాన్ తెలిపారు.

'ఆక్వారంగ రైతులకు న్యాయం చేయాలి'

పాలకొల్లు అర్బన్, మార్చి 20 : రాష్ట్రంలో ఆక్వారంగ రైతులకు న్యాయం చేయాలని జై భారత్ క్షీరా శ్రీరామ రైతు సంఘం ప్రభుత్వాన్ని కోరింది. స్థానిక ట్రిపుల్ ఎక్స్ కల్యాణ మడపంలో బుధవారం సంఘ సమావేశం గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో భగవాన్‌రాజు మాట్లాడుతూ ఆక్వా రైతులందరూ సంఘటితంగా పోరాడితేనే గుర్తింపు వస్తుందన్నారు. ఆక్వా రైతులకు న్యాయం చేయాలని, తొమ్మిది అంశాలతో కూడిన పలు సమస్యలపై సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈనెల 23న చలో భీమవరం కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్టు భగవాన్‌రాజు ప్రకటించారు. బోణం చినబాబు, రుద్రరాజు సత్యనారాయణ రాజు, మేడిది జాన్‌రాజు, ఎస్ బుజ్జి, చంటి రాజు తదితర సంఘ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

భీమవరం అర్బన్/భీమవరం టౌన్, మార్చి 20: ప్రపంచ పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకుని విజ్ఞాన వేదిక సంస్థ ఆధ్వర్యంలో సిగ్నీ స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ మనకు ఆనందాన్ని కల్గించే పక్షి జాతులలో పిచ్చుకలు ప్రధాన మైనవన్నారు. రాను రాను చెట్లు నరికి వేయడం, సెల్ టవర్ల రేడియేషన్ ప్రభావంతో పిచ్చుక జాతి అంతరించిపోతుందన్నారు. స్కూల్ డైరెక్టర్ సింగ్ ఇందుకూరి శివాజీ, అరసవల్లి మణికంఠ, వెంకటేష్, పార్వతి విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సీవీ రామన్ స్కూల్లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ పి.సరిత ఆధ్వర్యంలో నిర్వహించారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

భారీ వర్షం



తణుకు శివారు పొలాల్లో కురుస్తున్న వర్షం

పెనుగొండ/తణుకు, మార్చి 20 : ఆకాశం మేఘావృతమై వాతావరణం ఒక్కసారిగా చల్లబడి భారీ వర్షం కురిసింది. వారం పది రోజులుగా వేసవిని తలపించేలా ఎండలు ఎక్కువగా కాస్తుండడంతో ప్రజానీకం తీవ్ర ఆపసోపాలకు గురయ్యారు. బుధవారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో కొంత ఉపశమనం పొందారు. ఈ వర్షంతో మెట్ట పంటలకు లాభమేనని, పాలుపోసుకునే దశలో ఉన్న వరి చేలు దెబ్బతింటాయని రైతులు పేర్కొన్నారు.

వారిజ లిల్లీకి నేషనల్ ఉమెన్స్ యాక్టివ్ అవార్డు

పాలకొల్లు అర్బన్, మార్చి 20 :పట్టణానికి చెందిన వారిజ లిల్లీకి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ ఉమెన్స్ కాన్ఫరేషన్ యాక్టివ్ అవార్డును అందుకున్నట్టు లిల్లీ బుధవారం విలేకర్లకు తెలిపారు. చెన్నైలోని త్యాగరాజు పవన్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో తనకు గ్లోబల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జ్యోతి ప్రసాద్ అవార్డును అందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు ఆమెను అభినందించారు.

ఆధ్యాత్మికం

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహాల పునఃప్రతిష్ఠ

ఆకివీడు, మార్చి 20: వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహ మూర్తుల పునఃప్రతిష్ఠ బుధవారం వైభవంగా సాగింది. విశేష భక్త జనం మధ్య ధ్వజస్తంభం ఏర్పాటు, విగ్రహాల పునఃప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం, మహదాశీర్వచనం నిర్వహించారు. అఖండ అన్నసమారాధన జరిగింది. మధ్యాహ్నం స్వామి వారి శాంతి కల్యాణం చేశారు.

- ఉండి : ఉండి గణపవరం రోడ్డులో ధ్యానాంజనేయస్వామి అమృతశిల విగ్రహప్రతిష్ఠ మహోత్సవము వైభవంగా బుధవారం నిర్వహించారు. ముదునూరి కొండరాజు కాంప్లెక్స్‌లో ఆయన కుమారుడు సూర్యభాస్క రరాజు ఆధ్వర్యంలో సొంత నిధులతో విగ్రహం ఏర్పాటు చేసి ప్రతిష్ఠ నిర్వహించారు.
- భీమవరంటౌన్ :గునుపూడి ఉమా సోమేశ్వర జనార్ధన స్వామి దేవస్థానంలో స్వామికి 108 కేజీల పంచదారతో అభిషేకం చేసి ప్రత్యే క అలంకరణ చేశారు. పట్టణానికి చెందిన ఎం.సత్యనారాయణ, నైనాలశెట్టి లీలాప్రసాద్, కొమ్ము శ్రీనివాస్ సహకారంతో పంచదారతో అభిషేకం చేశారు.
- అత్తిలి : బల్లిపాడులో గల రుక్మిణీ, సత్యభామా సమేత మదనగోపాలస్వామి కల్యాణోత్సవాల సందర్భంగా బుధవారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ తోట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ భారీ అన్నసమారాధన నిర్వహించింది.
- తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం వాసవీ కన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో అమ్మవారికి మాస ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విశేష అలంకరణ చేశారు.
- గణపవరం : గణపవరం మండలం అర్ధవరంలో సీతారామ ఆలయం, ధ్వజస్తంభం, విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. రెండు రోజులుగా యజ్ఞయాగాదులు నిర్వహించారు. మూడో రోజు ఆలయ ధ్వజ, శిఖర విగ్రహ ప్రతిష్ఠలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.

సాయినాథుడికి మకరతోరణం బహూకరణ



మకరతోరణం అందిస్తున్న భక్తులు

నరసాపురం టౌన్,మార్చి 20: పట్టణంలోని గడ్డిబజార్ అయ్యప్పస్వామి ఆలయంలో వున్న సాయినా థుడికి మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ భూపతి నరేష్ దంప తుల ఆర్థిక సాయంతో మకరతోరణం, సింహాసనం, కలశాలను తయారు చేయించారు. వీటిని బుధవారం కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి నాయుడు చేతుల మీదుగా స్వామికి అలంకరించారు. మేడిద రాము, మల్లాడి మూర్తి పాల్గొన్నారు.

- పాలకొల్లు రూరల్ :వాలమర్రు గ్రామంలో పుంతలముసలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంగర చిన్న, ఉద్దరాజు రామకృష్ణంరాజు, నార్ని నారాయణస్వామి, యాండ్ర సింహాచలం, తమ్మ లక్ష్మి, ఆదిలక్ష్మి, మంగ, బండారు పద్మ తదితరులుపాల్గొన్నారు.
- పెనుగొండ : వడలి గ్రామంలో పట్టాభిరామ తెలగా కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టాభిరామాలయ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. తోలేటి శ్రీనివాసు దంపతులచే శంకుస్థాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూతన ఆలయం కట్టుటకు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.
- వీరవాసరం : వీరవాసరంలోని రుక్మిణి సత్యభామ సహిత వేణుగోపాలస్వామి కల్యాణోత్సవాలను మూడు రోజులపాటు వైఖానస ఆగమన శాస్త్ర ప్రకారం నిర్వహిస్తున్నామని ఈవో కొండవీటి రామచంద్రరావు బుధవారం తెలిపారు. బుధవారం స్వామి అమ్మవార్లను పెండ్లికుమారుడిని, పెండ్లి కుమార్తెగా చేసి రాత్రి అంకురార్పణ పూజలు నిర్వహించారు. గురువారం స్వామివారి గ్రామోత్సవం అనంతరం ఆమిరపు వెంకటనాగభూషణం శర్మ వాణీకుమారి దంపతులచే కల్యాణం జరిపిస్తామన్నారు.

వలంటీర్లతో ఓటర్లను మభ్యపెడుతున్నారు

» నరసాపురం జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్



ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకర్

నరసాపురం, మార్చి 20; వలంటీర్ల సాయంతో ఓటర్లను మభ్యపెట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఐదేళ్లల్లో ముదునూరి ప్రసాదరాజు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని 23వ వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, వలవల సావిత్రి, రవీంద్ర, ఠాగూర్, బి.సూర్యకుమారి, పి.నళిని, కృష్ణవేణి, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, గంటా వేణుగోపాల్, శ్రీధర్, పోలిశెట్టి సాంబ పాల్గొన్నారు.

సీతారామపురంలో జనసేనలో చేరికలు

నరసాపురం, రూరల్. మార్చి 20 : సీతారామపురం గ్రామానికి చెందిన 50 మంది ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు జనసేన నాయకుడు కలవకొలను తాతాజీ ఆధ్వర్యంలో బుధవారం జనసేనపార్టీలో చేరారు. వీరికి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ బొమ్మిడి నాయకర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. క్షత్రియ సామాజికవర్గానికి చెందిన జంపన గోపాలకృష్ణంరాజు, శ్రీనివాసరాజు, గణపతిరాజు, సత్యనారాయణరాజుతో పాటు మరి కొందరు పార్టీ తీర్థం తీసుకున్నారు. ఆకన చంద్రశేఖర్, వలవల కుమార్ తదితరులున్నారు.



సర్పంచ్, ఉపసర్పంచ్‌లను పార్టీలోకి ఆహ్వానించిన పత్సమట్ల ధర్మరాజు

జనసేనలోకి సర్పంచ్, ఉపసర్పంచ్, 40 మంది..

గణపవరం, మార్చి 20: వైసీపీ అధి కారంలోకి వచ్చాక రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళిందని జరగనున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి ద్వారా సుపరి పాలన అందుతుందని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన ఉమ్మడి అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు అన్నారు. బుధవారం గణపవరం మండలం సీహెచ్ అగ్రహారంలో జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన సర్పంచ్ చుక్కా అప్పారావు, ఉపసర్పంచ్ బొల్లాం దుర్గారావు, మరో 40 మంది కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. జనసేన నాయకులు కృష్ణంరాజు, తోట శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు గుడ్ల వీర్రాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండితో విడదీయరాని అనుబంధం : కలవపూడి శివ



పెదఅమిరం జైన్ దేవాలయం వద్ద కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే శివ దంపతులు

కాళ్ళ/ఆకివీడు/పాలకోడేరు/ఉండి, మార్చి 20 : ఉండి నియోజకవర్గంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. బుధవారం కాళ్ల మండలం పెదఅమిరంలో ఆదినాథ్ జైన్ భగవాన్ దేవాలయంలో కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పని చేశానన్నారు. ఉండి ప్రజలు 2009, 2014లో ఎనలేని ఆదరణ చూపారని గుర్తు చేశారు. 2019లో అధిష్ఠానం నిర్ణయం మేరకు నరసాపురం ఎంపీగా పోటీ చేయాల్సి వచ్చిందని, మళ్లీ ఉండి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని అధిష్ఠానానికి తెలిపినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉండి ప్రజల నిర్ణయం మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. మరోసారి తనను గెలిపించాలని కోరారు. ఆకివీడులో మెగా ర్యాలీలో భాగంగా ర్యాలీ నిర్వహించి వెలంపేట రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిచారు. పాలకోడేరు మండలంలో శివ స్వచ్ఛంద సంస్థ కార్యాలయం నుంచి ఉండి మండలంలోని పలు గ్రామాల మీదుగా ర్యాలీ నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ సాగి సాంబశివరాజు, భూపతిరాజు రాంబాబు, భూపతిరాజు శ్రీనివాసరాజు, పెన్మెత్స శివరామరాజు, గొట్టుముక్కల సాయివర్మ, బలరామరాజు, సతీష్‌రాజు, బుద్ధరాజు పద్మావతి, చింతపల్లి వెంకటేశ్వరరావు, మోపిదేవి శ్రీను, బురిడి రవిబాబు, ఇందుకూరి అప్పలరాజు, నడింపల్లి వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు మునిసిపల్ మార్కెట్ వేలం పాట

నరసాపురం, మార్చి 20: పట్టణ పరిధిలో చిరు వ్యాపారుల నుంచి రోజువారీ పన్ను వసూలు చేసుకునేందుకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్ వేలం పాటను గురువారం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు చెప్పారు. షెడ్యూల్ ప్రకారం పాటను మంగళవారం నిర్వహించాల్సి ఉంది. అయితే ఎన్నికల కోడ్ ఉన్నందున కలెక్టర్ అనుమతి తీసుకునామన్నారు. ఉదయం 11 గంటలకు పాటను నిర్వహిస్తామన్నారు.

Notice

NOTICE is here by given that the certificate (s) for **Venkta Padmavathi kalidindi** certificate No's: 222599, 222601, 222598 Equity Shares Nos.60 of Ultratech Cement Ltd. Standing in the name (s) of **Lakshmi Narasiha raju kalidindi & venkata padmavathi kalidindi** has/have been lost or mislaid and the undersigned has/have applied to the Company to issue duplicate certificate(s) for the said sheres. Any person who has any claim in respect of the said shares should write to our Registrar, KFin Technologies Limited. selenium Tower B, Plot 31-32, Gachibowli, Financial District, hyderabad-500032 within one month from this date else the company will proceed to issue duplicate certificate(s)

Name(s) of shareholder(s)
Venkata Padmavathi Kalidindi,
A.S.R.Nagar, Bhimavaram, 534202